
Email : telanganaveenaoffcial@gmail.com


Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 58 | హైదరాబాద్ | 20 బుధవారం నవంబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-



## కిమ్ జోంగ్ ఉన్‌తో రష్యన్ మంత్రి భేటీ

### కీలక అంశాలపై ఇరుదేశాల మధ్య ఒప్పందం

**న్యూఢిల్లీ,నవంబర్19( తెలంగాణ వీణ):**

రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో మాస్కోకు మద్దతుగా నార్త్ కొరియా పెద్ద మొత్తంలో సైనిక సాయం అందిస్తుంది. ఈ క్రమంలో కీలక పరిణామం జరిగింది. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తో రష్యా సహజ వనరులు మంత్రి అలెగ్జాండర్ క్లోజోవ్ సమావేశం అయ్యారు. ఈ మేరకు అక్కడి అధికారిక వార్తా సంస్థ తెలిపింది.

# అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

● కిరాయి మూకలతో చెరేగితే చండాడుతాం ● దుర్బుద్ధి పనులను మారుకోకుంటే జైలుకు తరలిస్తాం ● కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి ప్రజల్లోకి రావాలి ● తెలంగాణను అప్పులతో ముంచారు ● తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు ● మహిళల అండతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ● వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం ● వరంగల్‌ను ప్రముఖ నగరంగా తీర్చిదిద్దుతాం ● ఇక్కడ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం ● వరంగల్ వేదికగా విజయోత్సవ సభలో సిఎం రేవంత్

**వరంగల్,నవంబర్19 ( తెలంగాణ వీణ):**

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్‌ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం అని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న సొమ్ముతో కిరాయిమనుషులతో అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. వరంగల్ వేదికగా బీఆర్‌ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్ళీ మొలవ నివ్వనని శపథం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెచ్చిన బెల్ట్ షాపులు ఊరురా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో తాగుబోతుల సంఘానికి ఏకైక అధ్యక్షుడు కేసీఆర్ అని.. ఆయన ఫుల్ బాటిల్‌కు బ్రాండ్ అంబాసిడరని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు కేసీఆర్ జనాన్ని మత్తులో ముంచెత్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం- ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన విజయోత్సవ తొలిసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి

వివరాలు 2లో



## మహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

### సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం

### లక్షాధికారులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### వరంగల్ వేదికగా మహిళలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరాలు

**వరంగల్,నవంబర్19( తెలంగాణ వీణ):**



అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. హనుమకొండలో ప్రజా పాలన విజయోత్సవ సభలో భట్టి మాట్లాడారు. వచ్చే పదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల మేర వడ్డీ లేని రుణాలిస్తాం. వారిని లక్షాధికారులను చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చే కార్యక్రమాలను చేపడుతున్నాం.

వివరాలు 12లో

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

### రెగ్యులరైజ్ జివో 16 కొట్టివేత


### క్రమబద్ధీకరణ రాజ్యాంగ విరుద్ధమని వెల్లడి

### రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు ఎక్కిన నిరుద్యుగులు

**హైదరాబాద్,నవంబర్19( తెలంగాణ వీణ):**

కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాకిచ్చింది. వారి రెగ్యులరైజేషన్ చెల్లదని తీర్పునిచ్చింది. రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు షాకిస్తూ...సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవో 16 ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది.

వివరాలు 2లో




## నాపై అసత్య ప్రచారాలు చేస్తోంది

### అసత్య ప్రచారానికి బీజేపీ రూ.500 కోట్లు ఖర్చు చేసింది

### ప్రజల్లో విద్వేషాన్ని రగిల్చేందుకు యత్నిస్తోంది

### సీఎం హేమంత్ సోరెన్ ఆరోపణలు

**రాంచి,నవంబర్19(తెలంగాణ వీణ):**

తనపై అసత్య ప్రచారం చేసేందుకు బీజేపీ భారీ మొత్తంలో డబ్బులు ఖర్చు పెడుతోందంటూ ఝార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆరోపణలు చేశారు. ప్రజల్లో విద్వేషాన్ని రగిల్చేందుకు యత్నిస్తోందన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో బీజేపీ తనపై చేసిన ఆరోపణలపై

వివరాలు 2లో



## అక్రమాలు కూల్చడమే కాదు...

### చెరువుల రక్షణకూ కఠిన చర్యలు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**సంగారెడ్డి,నవంబర్19( తెలంగాణ వీణ):**

అక్రమకట్టడాలు కూల్చివేతలే కాదు.. కబ్జా చేసిన చెరువులను పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు.

వివరాలు 2లో



## ఏం చేశారని సంబరాలు

### అన్నిరంగాల్లో విఫలం అయ్యిందని ప్రజలు అంటున్నారు

-హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా-నీతో మోడీ ఎందుకు..మేము వస్తాం...ఎక్కడో చెప్పండి-లగచర్ల ఘటనతో రాష్ట్ర రైతుల్లో తీవ్ర ఆందోళన-ఏ క్షణాన మా భూములు పోతాయో అని భయం -మీడియా సమావేశంలో బిజెపి ఎంపి ఈటెల రాజేందర్

**హైదరాబాద్,నవంబర్19 (తెలంగాణ వీణ):**



కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మల్కాజ్‌గిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. ఏం ఘనత సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మెజార్టీ ప్రజలు చెబుతున్నారంటూ విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అబద్దాల పునాదుల మీద రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా. నీ హామీల అమలుపై చర్చకు మోడీ ఎందుకు? ఇక్కడ మేము ఉన్నాం. ఎక్కడ చర్చకు రావాలో రేవంత్ చెప్పాలి. మేము సిద్ధంగా ఉన్నాం. నీ ఆరు గ్యారంటీలే కాదు 420 హామీలపై చర్చిద్దామని ఈటల రాజేందర్ అన్నారు. గత ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మాసిటీకోసం 19వేల ఎకరాలు భూ సేకరణ చేసేందుకు ప్రయత్నించింది.

వివరాలు 12లో

## చైనా విదేశాంగ మంత్రితో జైశంకర్ భేటీ..

### సరిహద్దు ప్రాంతాల్లో బలగాల ఉప సంహరణపై చర్చ

### ఇరు దేశాలు మధ్య చర్చల్లో పురోగతి

### స్వాగతించదగ్గ విషయమన్న కేంద్రమంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ,నవంబర్19(తెలంగాణ వీణ):**

బ్రెజిల్‌లోని రియో డి జనిరోలో కొనసాగుతున్న జీ20 శిఖరాగ్ర సదస్సులో భాగంగా కేంద్రమంత్రి జైశంకర్ చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భారత్- చైనా సరిహద్దు ప్రాంతాల్లో వాస్తవాధీన రేఖ వెంబడి

వివరాలు 12లో





## కాంగ్రెస్‌వి విజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలు

### వరంగల్ వేదికగా సీఎం అందరికీ క్షమాపణలు చెప్పాలి

### మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్,నవంబర్ 19 (తెలంగాణ వీణ):**

కాంగ్రెస్ ప్రభుత్వంవి విజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శలు చేశారు.

వివరాలు 2లో

Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

## సంపాదకీయం

# హద్దులు దాటుతున్న రాజకీయాలు !

రాజకీయమంటే అర్థం మారిపోయింది. అధికారం కోసం నానాగడ్డి తినేందుకు నేతలు వెనకాడడంలేదు. కేవలం విమర్శలే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారు. పరస్పర విమర్శల్లో పడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అటు అధికార పార్టీ..ఇటు విపక్ష పార్టీలు పక్కన పెడుతున్నాయి.ఎంత తీవ్రంగా తిట్టి పోసుకుంటే అంత గట్టిగా రాజకీయాలు చేస్తున్నామని భావిస్తున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు భ్రష్టు పట్టిపోతున్నాయి. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా అవి హద్దులు దాటడమే వికృత పరిణామానికి పరాకాష్టగా చూడాలి. భాషను ఎలా వాడుకోవాలో తెలియడం లేదు. ఎత్తులు పై ఎత్తులు వేయడం అవసరమే కానీ అలవికాని భాషలో విమర్శలతో దాడులు చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎదుటి వారి ఆస్తులపైనా, కుటుంబంపైనా దాడులు చేసే స్థితికి నేతలు రావడం సరికాదు. ఎదుటివారు ఎంతగా రెచ్చగొట్టేలా చేసినా..అంతకు పదింతలుగా అలాంటి పంథానే ఎన్నుకోవాలి. కానీ దాడులతో కట్టడి చేయాలనుకుంటే సరికాదు. నేతలు హుందాతనం కోల్పోతున్నారు. విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే అయినా అవి కూడా హద్దులు దాటుతున్నాయి. వాడరాని భాష వాడుతున్నారు. రాయరాని భాషలో మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో గతంలో దాడులు, ప్రతిదాడులు ఎప్పుడూ ఉండేవి కావు. అడపాదడపా క్షేత్రస్థాయిలో స్వల్ప ఘటనలు మాత్రమే చోటు చేసుకునేవి. కానీ ఇప్పుడా పరిస్థితి కానరావడం లేదు. అధికార పార్టీ, విపక్ష పార్టీ అన్న తేడా లేకుండా దాడులకు, ప్రతిదాడులకు తెగబడు తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. విమర్శలకూ ఓ హద్దు ఉండాలన్న ఇంగితాన్ని మరచి నేతలు ప్రవర్తిస్తున్నారు. తాజాగా మూసీ సుందరీకరణ, లగచర్ల, ఎపిలో రాజధాని, పోలవరం, విశాఖలో జగన్ అక్రమంగా నిర్మాణాలు వంటి విషయాల్లో నడిచిన డైలాగ్ వార్ కాస్తా దాడులకు దారితీస్తోంది. ఇది ముమ్మాటికీ అవాంఛనీయం. ఇలాంటి ఘటనలు జరగరాదు. అలాంటి పరిస్థితులకు రాజకీయ నాయకులు కారణం కారాదు. తెలంగాణలో ఏక్‌నాథ్ షిండే మాడల్ రాజకీయాలు చేస్తున్నారని బీజేపీపై విమర్శలు వస్తున్నాయి. బిఆర్ఎస్ రేవంత్ లక్ష్యంగా ఆయన పదవి ఊడిపోతుందని అంటున్నారు. లగచర్ల విషయంలో సామాన్యులకు నష్టం జరిగితే అడ్డుకోవాల్సిందే. విమర్శలను ప్రజలు ఆలోచించే విధంగా చేయాలి. నిజాలు ఉంటేనే మాట్లాడాలి.ఎలాంటి సంస్కార హీనత సరికాదు. ఎపిలోనూ ఇటీవల వైసిపి నేతల తీరు దారుణంగా ఉంది. ఐదేళ్లపాటు దాడులకు తెబడ్డారు. అక్రమంగా కేసులు బనాయించారు. నాయకులు యాత్రలు చేస్తుంటే అడ్డుకున్నారు. ఎక్కడ కాలు బయటపెట్టినా పోలీసులు నో చెప్పారు. సభలూసమావేశాలు నిర్వహించుకోకుండా చేసారు. కేసులు పెట్టి వేధించారు. విపక్షాలను అడ్డుకోవడం కోసం అనేక దుర్మార్గాల కు పాల్పడ్డారు. ఇప్పుడు ఎపిలో శాంతిభద్రతలు లేవంటూ గగ్గోలు పెడుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసంబ్లీకి వస్తామని అంటున్నారు. ఇంతకన్నా దారుణం ఉండదు. ఐదేళ్ల పాటు సిఎంగా చేసిన జగన్ నిబంధనలు తెలయకుండా,తన వైఫల్యాలను గుర్తించకుండా వ్యవహరిస్తున్నారు. గతంలో మల్లన్న సాగర్ విషయంలో నిరంకుశంగా వ్యవహరించి, రైతులపై కేసులు పెట్టిన బిఆర్ఎస్ ఇప్పుడు లగచర్ల విషయంలో నానాగడ్డీ కరుస్తోంది. ఫార్మాసిటీ పేరుతో బలవంతంగా భూములు లాక్కున్న కెటిఆర్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు. అయితే ఎప్పుడైనా, ఎక్కడైనా భూసేకరణ మాత్రం బలవంతంగా సాగరాదు. సామాన్య ప్రజలకు నష్టం జరిగకుండా అడ్డుకోవాల్సిందే. సమస్యలను పెద్దవి చేసిచూపుతూ ..మొత్తంగా రాజకీయాల్లో హింసను జొప్పిస్తున్నారు. ఎవరిది పైచేయి అనేకన్నా అనేక సందర్భాల్లో అధికార పార్టీకి పోలీసులు వత్తాసుగా మారారు. దాడులకు తెగబడుతున్నా చూసీచూడనట్లుగా మిన్నికుంటున్నారు. మొత్తంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు శృతి తప్పుతున్నాయి. హద్దులు మీరుతున్నాయి. దాడులకు నేతలు తెగబడుతున్నారు. ఇది ఫ్యాక్షన్ తరహా రాజకీయం తప్ప మరోటి కాదు. వాంఛనీయం అస్సలు కాదు. ఇలాంటి వాటికి స్వస్తి చెప్పాలి. లేకుంటే ప్రజలు అయినా ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇక లగచర్ల విషయంలో ప్రభుత్వం పునరా లోచన చేయాలి. బలవంతపు భూసేకరణమాత్రంసరికాదు. తెలంగాణలో అనాగరిక రాజ్యం నడుస్తున్నదని, నియంతృత్వ పాలన కొనసాగుతున్నదని, ఏహోదా లేని సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి డిఫాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నట్లు బిఆర్ఎస్ ఆరోపిస్తున్నది. తెలంగాణలో అరాచక పాలనపై ప్రధాని మోదీ సహా రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు మొత్తంగా బీజేపీ ఎందుకు స్పందించటం లేదని కేటీఆర్ నిలదీస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ సర్కార్ ఉన్నప్పుడు కూడా ఇలాంటి డిమాండ్‌లే వచ్చాయి. మరి ఆనాటి పాలనపైనా విచారణకు ఆదేశిస్తే మంచిదే. అమాయక పేదల పక్షాన బీజేపీ,బిఆర్ఎస్ నేతలు ఎందుకు సవతి తల్లి ప్రేమను ఒలకబోస్తున్నాన్నే ముఖ్యం. గిరిజనులపై పోలీసులే లైంగిక వేధింపులకు పాల్పడ్డారని బిఆర్ఎస్ చేస్తున్న విమర్శల్లో నిజాలను వెలికి తీయాలి. ఇప్పటికైనా కేంద్రానికి మనసుంటే ఈ ఘటనపై వెంటనే విచారణ చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సరార్ చేసిన అఘాయిత్యాలపై బాధితులు మానవ హకుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్‌ను కలిసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషన్ల ద్వారా న్యాయం జరుగుతుందని బాధితులకు, తమకు విశ్వాసం ఉన్నదని కేటీఆర్ చెప్పారు. దాష్టీకానికి పాల్పడిన పోలీసులకు నోటీసులు ఇస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు. 'లగచర్ల ఘటనను దేశ ప్రజాస్వామ్యం దృష్టికి తెస్తం.. రాజ్యసభలో మా ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులతో వివరించి తెలంగాణలో రేవంత్ బండారాన్ని ఎండగడుతం అని స్పష్టంచేశారు. అయితే సమస్యలను దృష్టికి తెచ్చే క్రమంలో ఎలాంటి అలజడులు, పరస్పర నిందా రోపణలు సరికాదు. రాజకీయాల్లో మంచి వాతావరణం కోసం అందరూ కృషి చేయాలి.

# అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

మొదటిపేజీ తరువాయి

రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.రాష్ట్ర ఆదాయం నెలకు రూ.18500 కోట్లలో రూ.6500 కోట్లు జీతాలు రూపంలో.. మరో రూ.6000 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ రూపంలో పోతున్నాయని తెలిపారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడదాం రావాలని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నువ్వు అసెంబ్లీకి రావు.. ఇద్దరు చిల్లరగాళ్ళను వదిలావని కేటీఆర్, హరీష్ రావుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే జైల్లో పెట్టి ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. 11 నెలల్లోనే ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకు తెలిసొచ్చిదన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ మీరు ఫామ్ హౌజ్‌లోనే ఉండండి.. ప్రజలు ఏం కోల్పోలే.. మీ ఇంట్లో నలుగురి పదవులు మాత్రం పోయాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. దీంతో 50వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా-రంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని మండిపడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. వరంగల్ గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ.2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం అని సీఎం ప్రకటించారు. తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హోదాల్లో ఉన్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క,కోమటిరెడ్డి,శ్రీధర్ బాబు, పొంగులేటి,జూపల్లి, పొన్నంప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ఎంపి కడియం కావ్య, కడియం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలు కూల్చడమే కాదు...

అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. వెంకరమణ కాలనీ, శంభునికుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్‌ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మరావు నగర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్.. స్థానికులతో మాట్లాడారు. అక్కడ భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికుల రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తాం. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తాం. పద్మావతి లేఅవుట్‌కు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ చేసి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో రోడ్లు, పార్కులు, చెరువులు కబ్జాకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటిపైనా పూర్తిస్థాయి విచారణ చేస్తాం. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. చెరువుల పునరుద్ధరణ అనేది ప్రధాన అజెండగా పెట్టుకున్నాం. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తాం. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులు తప్పు చేసినట్లు విచారణలో తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ వెల్లడించారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్యం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు తెలిపారు. అయితే దీనిపై హైకోర్టు నుంచి తమకు ఆర్డర్ కాపీ వస్తే స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16ను కెసిఆర్ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సగం జీతానికే సేవలు అందిస్తున్నట్లుగుర్తించిన గత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జివో 16 ద్వారా రెగ్యులరైజ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16 తీసుకొచ్చింది. దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యూలరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం అంటూ దాఖలైన పిటిషన్లను ధర్మాసనం మంగళవారం విచారించింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. దాంతో రెగ్యూలరైజ్ అయిన ఉద్యోగులు మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారను న్నారు. ఏళ్ల తరబడి పడుతున్న వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయని చెబుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ ద్వారా నిరుద్యోగులుగా ఉన్న తమకు ఉద్యోగాలు దక్కకుండా పోయాయని నిరుద్యోగులు ఆరోపిస్తూ పిటిషన్ వేశారు. దీంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో అని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు.

## నాపై అసత్య ప్రచారాలు చేస్తోంది

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి ఎక్స్ (ట్విటర్) వేదికగా రియాక్ట్ అయ్యారు. ప్రజల్లో నాపై విద్వేషాన్ని వ్యాప్తి చేసేందుకు కాషాయ పార్టీ ట్రై ఏకంగా రూ. 500 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. అలాగే, రాష్ట్రంలోని సంకీర్ణ సర్కార్ గురించి అసత్య ప్రచారం చేసేందుకు 9 వేలకు పైగా వాట్సప్ గ్రూప్‌లను సృష్టించిందన్నారు. కానీ, నేను ఝార?ండ్ బిడ్డని.. ఈ గడ్డపై ఇలాంటి సంస్కృతికి తావు లేదని పిలుపునిచ్చారు. అలాంటి పనులు ఎప్పటికీ చేయలేనని సీఎం హేమంత్ సోరెన్ చెప్పుకొచ్చారు. ఇక, బిహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి కొందరిని ప్రచారానికి కాషాయం పార్టీ తీసుకొచ్చిందని ఝార?ండ్ సీఎం ఆరోపించారు. వారితో నాకు వ్యతిరేకంగా మాట్లాడించి.. ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్లాన్ చేస్తుందన్నారు. ఇందు కోసం ఒక్క నియోజకవర్గంలోనే రూ.కోటికి పైగా ఖర్చు పెట్టంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఎన్నికల ప్రచారం చేయకుండా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.. ఎన్నికల బాండ్లు, నకిలీ ఔషధాలు, నకిలీ వాక్సిన్లతో మేము ప్రజల జీవితాలతో ఆడుకోలేదని భారతీయ జనతా పార్టీపై ముఖ్యమంత్రి సోరెన్ మండిపడ్డారు.

## కిమ్ జోంగ్ ఉన్‌తో రష్యన్ మంత్రి భేటీ

మొదటిపేజీ తరువాయి

వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, శాస్త్ర సాంకేతిక సహకారంతో సహా అనేక అంశాలపై వీరు చర్చించుకున్నట్లు పేర్కొనింది. ఇది స్నేహపూర్వకమైన భేటీగా ఆ సంస్థ ప్రకటించింది. మరోవైపు రష్యన్ మిలటరీ అకాడమీ ప్రతినిధులు సైతం ప్యాంగ్‌యాంగ్‌లో పర్యటించినట్లు సమాచారం.కాగా, ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యా- నార్త్ కొరియా సంబంధాలు బలపడుతున్నాయి. కీవ్‌తో యుద్ధానికి సపోర్టుగా ఇప్పటికే 11వేల మంది ఉత్తర కొరియా సైనికులు రష్యాలో శిక్షణ పొందుతున్నారని ఉక్రెయిన్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రష్యా- ఉత్తర కొరియా దేశాల మధ్య రక్షణ ఒప్పందాన్ని సైతం కుదుర్చుకున్నాయి. శత్రుదేశం నుంచి దాడి జరిగితే ఈ రెండు ఒకదానికొకటి సహకరించుకునేలా ఒప్పందాలు చేసుకున్నట్లు అక్కడి మీడియా చెప్పుకొచ్చింది. ఉక్రెయిన్ యుద్ధం, కొరియా ద్వీపకల్పంలో అమెరికా మిత్రపక్షాల మధ్య పెరుగుతున్న సైనిక భాగస్వామ్యంతో కిమ్ జోంగ్ ఉన్, వ్లాదిమీర్ పుతిన్ల మధ్య స్నేహం మరింత స్ట్రాంగ్ అవుతుండటం పాశ్చాత్య దేశాలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.

## కాంగ్రెస్‌వి విజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలు

మొదటిపేజీ తరువాయి

అన్ని వర్గాలను సక్సెస్ ఫుల్‌గా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా అన్ని వర్గాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషన్, మహిళలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని కోరారు. పది నెలల్లో రాష్ట్రాన్ని పదేళ్ల వెనక్కి తీసుకువెళ్లారని ఆరోపించారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. "ఎవరనుకున్నారు ఇట్లవున్నానని.. ఎవరునుకున్నారు ఇట్లవున్నానని' ప్రజాకవి కాళోజీ నినదించినట్లు కాంగ్రెస్ చేతిలో ప్రజలు దగా పడ్డారు. రైతులు దారుణంగా మోసపోయారు. ఆ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు, అపజయాలను కప్పిపుచ్చుకునేందుకు వరంగల్ వేదికగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు. ఏం సాధించారని సంబురాలు జరుపుకుంటున్నారు రేవంత్ రెడ్డి. ఇదే వరంగల్ వేదికగా ఇచ్చిన రైతు డిక్లరేషన్‌కు ఏడాది అయినా అతీగతీ లేదు. డిక్లరేషన్‌లో చెప్పిన మొట్ట మొదటి హామీ రూ. 2లక్షల రుణమాఫీ ఇంకా పూర్తి చేయలేదు. రైతులు, కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15వేల భరోసా దిక్కులేదు. ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి ఇస్తాన్న రూ.12వేలు ఇవ్వనేలేదు. పది రకాల పంటలకు ఇస్తామన్న బోనస్ బోగస్ చేశారు. ఆనాడు మీరు ఇచ్చిన 9 హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదు. ఇందుకేనా మీ వరంగల్ విజయోత్సవ సభ రేవంత్ రెడ్డి. మీ పది నెలల పాలనలో రాష్ట్రాభివృద్ధి పదేళ్ల వెనక్కి వెళ్లింది" అని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# డిసెంబర్ 1న మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి

**-ఈనెల 22 న నేరేడ్మెట్ లోని మాల సమ్మేళన విజయవంతం చేయాలి-మల్కాజిగిరి మాల సంఘం నేతలు.**



**తెలంగాణ వీణ:మల్కాజిగిరి**

డిసెంబరు 1 తారీఖున సికింద్రాబాద్ పేరెడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మల్కాజిగిరి మాల సంఘం నేతలు తెలిపారు. మంగళవారం ఓల్డ్ నేరేడ్మెట్ లోని అంబేద్కర్ భవన్ లో మాలల సింహ గర్జన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేనెల డిసెంబర్ 1వ తారీఖున సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని మల్కాజిగిరి నియోజకవర్గం మాల సంఘం నేతలు రావుల అంజయ్య, కరంచంద్, గంగాధర్ కృష్ణ, ఉపేందర్, ఆస శ్రీరాములు నీలం సతీష్ , లక్ష్మీపతి,తెలిపారు.. ఈ సందర్భంగా మాల సంఘం నేతలు మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తారీఖున సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జనకు ప్రతి ఒక్క మాలలు తరలి రావాలని పిలుపునిచ్చారు. మాలల ఐక్యత చాటడం కోసం సింహ గర్జనకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈనెల 22వ తారీఖున ఓల్డ్ నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్లో డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22వ తారీఖున సమావేశానికి ఎమ్మెల్యే వివేక్ పాల్గొంటారని తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గం లోని ప్రతి మాలలు ఈ సమావేశానికి హాజరుకావాలని, డిసెంబర్ ఒకటిన జరిగే



సింహగర్జనకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలలు కృష్ణమూర్తి ,వినోద్, ప్రశాంత్, శివ., మాల సంఘ నేతలు పాల్గొన్నారు

## ఏబీవీపీ ఉస్మానియ యూనివర్సిటీ ఆధ్వర్యములో ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

**తెలంగాణ వీణ/ఓయూ:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ అర్ట్స్ కళాశాల ఆవరణలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా విద్యార్థి నాయకులు ఝాన్సీ లక్ష్మీబాయి వీరత్వం ,పట్టుదల , ధైర్య సాహసాలు నేటి యువత ముఖ్యంగా మహిళలు,విద్యార్థినులు ఆదర్శంగా తీసుకోవాలనీ , ఆమె బ్రిటిష్ పరిపాలనలో బానిసత్వంలో ఉన్న దేశానికి స్వాంతత్రం తెచ్చే విషయములో ఎదురుండి పోరాడి వీరమరణం పొందింది అని ఆమె పోరాట పటిమ దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తుంది అని కొనియాడారు. నేటి మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకొని తమని తాము రక్షించుకునే విధంగా ధైర్య,సాహసాలు కలిగి ఉండాలని వారు ప్రసంగించారు .ఈ కార్యక్రమంలో జాతీయ మీడియా మెంబర్ శ్రీహరి, అల్ స్టేట్ యునివర్సిటీస్ కన్వీనర్ జీవన్,స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అలివేలి రాజు, శ్రీధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దృహన్, హరిప్రసాద్,విద్యార్థి నాయకులు సంపత్,రాహుల్,సాయి, శేఖర్, శ్రీకర్,నవీన్,నితిన్,విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు



## ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం-బండి రమేష్

**తెలంగాణవీణ - కూకట్ పల్లి..**

..భారతదేశ విభజన అనంతరం, ప్రధాన మంత్రులుగా నెహ్రూ ,ఇందిరా గాంధీ వేసిన బలమైన పునాదులు, దేశ అభివృద్ధిలో కీలకంగా మారాయని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు, దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ,మంగళవారం కూకట్పల్లి నియోజకవర్గం లో ఆమె జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, అల్లాపూర్, కెపిహెచ్బి, మూసాపేట, బాలాజీనగర్, బోయిన్ పల్లి డివిజన్లలో ఇందిరా గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు వారు ఇందిరాగాంధీ విగ్రహానికి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా బండిరమేష్ మాట్లాడుతూ, దేశ తొలి మహిళ ప్రధానిగా ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు, దేశం కోసం ఆమె ప్రాణాలు సైతం కోల్పోయారన్నారు. నేడు ప్రపంచంలో భారతదేశం స్థిరంగా అభివృద్ధి సాధిస్తుందంటే అది, నాటి ప్రధాని ఇందిరాగాంధీ నాయకత్వ పటిమ అన్నారు. పొరుగు దేశాలతో, యుద్ధ సమయంలో కూడా ఇందిరాగాంధీ పలుసాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారన్నారు, ఆమెను ఆదర్శంగా తీసుకుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తూ, తెలంగాణ రాష్ట్రం లో, అభివృద్ధి, సంక్షేమ కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమైన నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షురాలు, యూత్ నాయకులు, మైనార్టీ నాయకులు, నాయకురాలు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఓబిసి సెల్ నాయకులు మరియు సీనియర్ నాయకులు, ఎస్సి సెల్ నాయకులు, వివిధ సెల్ అధ్యక్షులు, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా నారాయణ పాఠశాలల స్పోర్ట్స్ మీట్

**తెలంగాణ వీణ/తార్నాక:**

నారాయణ పాఠశాలల స్పోర్ట్ మీట్ అత్యంత ఘనంగా నిర్వహించారు.కబడ్డీ, కోకో క్రికెట్,వివిధ క్రీడలు బాల బాలికలకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి మాట్లాడుతూ... క్రిడల ద్వారా మానాసికోల్లాసం తో పాట, సోదర భావం పెంపొందుతాయి అని అన్నారు. అలాగే ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా అది గెలుపుకు నాందిగా మలచుకోవాలన్నారు. ఓలంపిక్స్ సెక్రటరి మల్లారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులే దేశ భవిష్యత్తు అని,మీరే సాంకేతిక సంపదగా మారాలని,నారాయణ యాజమాన్యం ఇలాంటి ఈవెంట్స్ నిర్వంచడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జి ఎమ్ గోపాల్ రెడ్డి,ఏ జి ఎమ్ బాల పరమేశ్వరరావు, నారామణ జోన్ (ఎన్ జి) ఫ్రిన్సిపాల్సు, కోఆర్డినేటర్, ఉపాధ్యయ భృందం తదితరులు పాల్గోన్నారు.

## భూములు కోల్పోయిన మాకు న్యాయం చేయండి

**తెలంగాణ వీణ ములుగు**

కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులు ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు.. కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామమైన మామిడి గ్రామస్తులు తమకు ప్యాకేజీలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు రాలేదని మంగళవారం ములుగు ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు వారు మాట్లాడుతూ గ్రామంలో అనర్హులైన చాలామందికి ప్యాకేజీలు ఇల్లులు ఇచ్చారని అర్హులమైన మాకు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని ప్రభుత్వం గుర్తించడం లేదని గ్రామంలోని పెద్ద మనుషులు వారికి సంబంధించిన వారికి మాత్రమే ప్యాకేజీలు ఇల్లులు ఇప్పిస్తున్నారని వారు అన్నారు న్యాయబద్ధంగా మేము పోరాడుతున్నామని మాకు కచ్చితంగా మాకు రావాల్సిన ప్యాకేజీలు ప్రభుత్వం అందించాలని వేడుకున్నారు. గ్రామం కాళీ చేసే సమయంలో అధికారుల మాటలు విని మేము కాళీ చేశామని అయినా కూడా మమ్మల్ని ఇప్పుడు గుర్తించడం లేదని వారు అన్నారు గ్రామంలోని పెద్దమనుషులు మాకు న్యాయం మమ్మల్ని కొండపోచమ్మ సాగర్లో ముంచారని బాధితులు వాపోయారు ఇప్పటికైనా మాకు న్యాయబద్ధంగా ప్యాకేజీలు ఇప్పించాలని ఎమ్మార్వో తో గోడు వెళ్లబుచ్చుకున్నారు

### పై అధికారుల దృష్టికి తీసుకెళ్తా -ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి

ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ మీకు న్యాయంగా రావలసిన ప్యాకేజీలు ఇప్పిస్తామని ఈ విషయమై పై అధికారులతో మాట్లాడుతానని అన్నారు. నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చానని మీ బాధలు మాకు తెలుసు అని గ్రామంలో ఉంటున్న ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పిస్తామని ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి అన్నారు



## గుండ్లపల్లి నల్లచెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

యాదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి వద్ద సొంత నిధులతో డిపి ని ఏర్పాటు చేయడం ద్వారా యాదగిరిగుట్ట మండలం నల్లచెరువు,తోపుగాని చెరువు,గండి చెరువులు నిండి అలుగు పారుతుండడంతో నీటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో పాటు పట్టణంలో పెద్దమోరి పుర్తి స్థాయిలో మురికిగా ఉండటం ఇప్పుడు వచ్చిన ఈ నీటి తో పెద్ద మోరిలో ఉన్న మురికి పూర్తిగా కొట్టుకపోవడం తో పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన గాలి దోమలు లేని ప్రదేశంగా మారింది. ఈ మేరకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పట్టణంలోని పలు కాలనీల వద్ద డ్రైనేజీని పరిశీలించి, పేరుకుపోయిన చెత్తను తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,పట్టణ అధ్యక్షులు,అధికారులు, యాదగిరిగుట్ట,పట్టణ,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024






## తార్నాక ఎర్రకుంట చెరువు పునరుద్ధణకు కదిలిన హైడ్రా

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక మున్సిఫల్ డివిజన్ పరిధిలోని నిరుపయోగంగా మారిన ఎర్రకుంట చెరువు పునరుద్దరణ పనులు మంగళవారం చేపట్టారు. నిజాం కాలం నాటి లాలాగూడ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 123 నుంచి 126 వరకు దాదాపు 26 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎర్రకుంట చెరువు ప్రస్తుతం కబ్జా కోరల్లో చిక్కుకుంది. చెరువు భూముల సంరక్షణ, చెరువు పునరుద్దరణకు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హైడ్రా అధికారులు తార్నాకకు కదిలారు. తార్నాకలోని నాగార్జున కాలనీ సంక్షేమ సంఘం, చెరువుల పరిరక్షణ సమితి. ఇలా పలువురు చేసిన ఫిర్యాదులతో ఇటీవలే హైడ్రా కమీషనర్ రంగనాథ్ తార్నాక ఎర్రకుంట చెరువును సందర్శించి పరిశీలించారు. గతంలో దాదాపు 6 ఎకరాల విస్తీర్ణంలో (5.90) ఎఫఎల్గా నిర్ధారించిన భూముల్లో చెరువు పునరుద్దరించి అభివృద్ధి చేస్తామన్నారు. ఇందుకు అనుగుణంగా మారెడుపల్లి తహసీల్దార్ భీమయ్య గౌడ్ పర్యవేక్షణలో ఇరిగేషన్ ఏఈ సుదీర్ కుమార్ నేతృత్వంలో అధికారులు, డిఆర్ఎఫ్ బృందాలు వచ్చి రెండు ప్రొక్లెయిన్ల సహాయంతో చెరువు భూముల్లో పెరిగిన చెట్లను, తుప్పలను(జంగిల్ కటింగ్) తొలగించే పనులు చేపట్టారు. ఒక్కటైతున్న కబ్జాదారులు-హర్షం వ్యక్తం చేస్తున్న ఎర్రకుంట బస్తీ వాసులు, తార్నాక కాలనీ సంక్షేమ సంఘాలు. తార్చాక ఎర్రకుంట చెరువును అభిన్నది చేసేందుకు కాలనీ సంక్షేమ సంఘాలు. తార్నాక ఎర్రకుంట చెరువును అభివృద్ధి చేసేందుకు మంగళవారం ఉదయమే ఆధికారులు డిఆర్ఎఫ్ బృందంతో పాటు రెండు జెసిబిలతో చెరువు వద్దకు కదలి రావడంతో దాదాపు 30, 40 ఏళ్ల నుంచి చెరువు భూములను ఆక్రమించిన భూ కబ్జాదారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. చెరువు భూములకు నకిలీ పత్రాలు సృష్టించిన ఆక్రమించిన కొందరూ కబ్జాదారులంతా ఒక్కటైనారు. తాము ఆక్రమంగా కబ్జా చేసిన భూములను ఏవిధంగా దక్కించుకోవాలనే విషయాలపై చర్చలు జరుపుతున్నారు. కాగా మరో వైపు చెరువు అభివృద్దిని కోరుతున్న తార్నాకలోని పలువురు కాలనీ సంక్షేమ సంఘాలు, ఎర్రకుంట బస్తీ వాసులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువు భూములు, చెరువు తూముపై వెలసిన అక్రమ నిర్మాణాలు(కమర్షియల్)ను తొలగించాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



## జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు మల్కాజ్గిరి ఎమ్మెల్యే విన్నతి..

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి**

జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్ ను మంగళవారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఆర్.కె.పురం బ్రిడ్జి మరమ్మతులు వెంటనే చేపట్టాలని, మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలక్కుండా తాత్కాలిక ఉపశమనం కల్పించాలని ,అదేవిధంగా బ్రిడ్జి వెడల్పు చేసేందుకు చొరవ చూపించాలని,ఎన్ఎండిసి నుంచి ఆర్టీసీ చౌరస్తా వరకు బాక్స్ డ్రైన్ పనులు ఎస్ ఎన్ డి పి లో భాగంగా నిర్మించాలని సి ఆర్ ఎం పి పరిధిలోని అన్ని రోడ్లను మరమ్మతులు చేయాలని, యాప్రాల్ జంక్షన్ అభివృద్ధి చేయాలని ని , యాప్రాల్ జంక్షన్ అభివృద్ధి చేయాలని జోనల్ కమిషన్ కు వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మేకల సునీత యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ బి ఆర్ ఎస్ నేతలు బద్దం పరశురాం రెడ్డి,అనిల్ కిషోర్ గౌడ్ ,మేకల రామయాదవ్ ,భాగ్యనందరావు, వంశీ ముదిరాజ్, బాజీ, పేపర్ శీను ,సురేష్ ,జనార్ధన్ ,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు






# ఇచ్చిన హామీలు ఎమ్ నెరవేర్చావని విజయోత్సవ సభ

## ఆల్విన్ కాలనీలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ..ఎమ్మెల్యే మాధవరం





**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

ఎమ్ సాధించావని విజయోత్సవ సభ, ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చావని ప్రజా పాలన విజయోత్సవ నిర్వహిస్తున్నారని, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రేవంత్ సర్కార్ పై మండిపడ్డారు. మంగళవారం నాడు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని, ఆల్విన్ కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో,ఎల్లమ్మ బండ లోని గోదా కృష్ణ ఫంక్షన్ హాల్ లో, బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబిపుర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవర కృష్ణారావు మాట్లాడుతూ, రాజకీయ నాయకుడిగా,తన రాజకీయ ప్రస్థానం ఈ నియోజకవర్గం నుండి మొదలైందని, కౌన్సిలర్ గా గెలుపొంది వైస్ చైర్మన్ గా ఎన్నో అభివృధి పనులు చేసానని ఆయన గుర్తుచేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హాయంలోనే హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందిందని, దానికి నిదర్శనం హైదరా బాదులో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిడమే అని అన్నారు,. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా, కెసిఆర్ ను బిఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తుదన్నారు. చరిత్రలో కేసీఆర్ ను తిట్టిన ఎవరు కూడా బాగుపడలేదని, రాబోయే రోజుల్లో కూడా ఈ ప్రభుత్వానికి, పార్టీకి అదేగతి పడుతుందని అన్నారు. శేరిలింగంపల్లి లో బిఅర్ఎస్ లో గెలుపొంది, కాంగ్రెస్ పార్టీలో నాయకులు చేరారు తప్ప, కార్యకర్త లందరూ బిఆర్ఎస్ పార్టీ లోనే ఉన్నారని, కార్యకర్తలకు ,నాయకులకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటామని ఎమ్మెల్యే మాధవరం హామీ ఇచ్చారు. ఇక మీదట పార్టీ నుండి వెళ్లిన వారికి తిరిగి బిఅర్ఎస్ పార్టీలో స్థానం లేదని, ఇక్కడున్న నాయకుల్లోనే ,తర్వాత ఎమ్మెల్యే గా అయినా,కార్పొరేటర్ గా అయినా అవకాశం దక్కుతుందని అన్నారు అనంతరం జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు మాట్లాడుతూ, మేడ్చల్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం విజయాలు సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ సభ కాదు సంవత్సరికం జరుపుకుంటున్నారని, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఎద్దేవ చేశారు. ఏం సాధించారని, ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని విజయోత్సవ వేడుకలు జరుపు కుంటున్నారని, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు నాయకునికి మంచి రోజులు వస్తాయని, పార్టీ కోసం పనిచేసిన నాయకులను ఖచ్చితం న్యాయం జరుగుతుందని, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రోజాదేవి రంగారావు , జూపల్లి సత్యనారాయణ, కే.జగన్, మంత్రి సత్యనారాయణ, సంతోష్ రావు, రాములు గౌడ్, సమాద్,ఖాజా,జగదీష్, సాయి గౌడ్, ఉద్యమ కారులు సిల్వర్ మనీష్ ,మాచర్ల భద్రయ్య, మహేష్, నాగేశ్వరరావు, ఏడుపాయల శ్రీను, శంకర్, లక్ష్మణ్, అద్వకేట్ శ్రీనివాస్, రామస్వామి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఇందిరాగాంధీ

### దేశంలోనే ఆదర్శ నాయకురాలు ఇందిరాగాంధీ

### పేదరిక నిర్మూలన చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ


### ఇందిరాగాంధీ అడుగుజాడల్లో నడవాలి

### కేంద్ర మాజీ మంత్రి ...సర్వే సత్యనారాయణ

### కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్.. బండి రమేష్

**తెలంగాణవీణ - కూకట్ పల్లి**

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయురాలు దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. మంగళవారం దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని, ఆసియాలో అతిపెద్ద కాలనిగా కేపిహెచ్బి. కాలనీ లోని మలేషియన్ టౌన్షిప్ చౌరస్తాలో, గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ, భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఘనత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దే అన్నారు. దేశంలో మరే ప్రధాని చేపట్టని విధంగా ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయ కరణ, రాజభరణాల రద్దు, ఇలాంటి పథకాలతో పాటు గరీబి హటావో పేరుతో, నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీని ఈ తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ సూచించారు. ఆదర్శంగా పరిపాలించిన తీరుతో పాటు దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళ నాయకురాళ్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఏఎంసీ మెంబర్ ఫణీంద్ర కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకలు మైకల్, లక్ష్మీనారాయణ, పొడుగు అప్పారావు, రంగస్వామి, డివిజన్ అధ్యక్షురాలు పొన్నం రజిత, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేష్మ,గిరి నాయుడు,శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, బాబురావు, నితీష్ గౌడ్, మరియు మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు వివిధ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.





## 71వ అఖిలభారత వారోత్సవాలు హాజరైన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**తెలంగాణ వీణ/తార్నాక:**

భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనా నికి ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరై మాట్లాడుతూ జిల్లా సహకార అధికారి బి సంజీవరెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఈర్ల శంకర్ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం గౌరవ అధ్యక్షులు సందన వేణి మహేంద్ర నాథ్ యాదవ్ వన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి హాజరై ఏడు రంగుల జెండా ఎగరవేసి సహకార గీతం లో పాల్గొని అనంతరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో దుప్పట్లు చీరలు అవార్డ్స్ సర్టిఫికెట్లు సహకార సంఘాల బలోపేతం చేసిన సొసైటీ అధ్యక్షులకు అవార్డ్స్ ప్రశంస పత్రాలు మరియు బతుకమ్మ మహిళలకు చీరల పంపిణీ అవార్డ్స్ వృద్ధులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు బత్తుల శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర సలహాదారు బేరి రామచందర్ యాదవ్ అక్కల మధుకర్ యాదవ్ భీమారం మండల నాయకులు కట్కూరి ప్రకాశ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి భూక్య తిరుమల లక్ష్మణ్ పున్నం సంఘం నాయకులు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మండే మల్లేష్ యాదవ్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ గౌరవ అధ్యక్షులు వేల్పుల పర్వతాలు యాదవ్ గాదన వేణి మహేష్ యాదవ్ పల్లంలో సదానందం యాదవ్ గట్టు మహేష్ యాదవ్ సత్తన్న యాదవ్ కాటవీన మహేష్ యాదవ్ కనగంటి సంపత్ యాదవ్ చిర్రం పోచన్న కొమ్ము రాజశేఖర యాదవ్ మహేందర్ యాదవ్ అన్న మల్లేష్ ముదిగిరి కొమురయ్య గట్టన్న యాదవ్ పాల్గొన్నారు








# ఇందిరా గాంధీ జయంతి వేడుకలు





**చేగుంట తెలంగాణ వీణ నవంబర్ 19**

చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళలు సమర్పించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవం గా జరుపుకుంటుందని తెలిపారు. దేశంలోని పేద ప్రజల కోసం కానా మకాన్ (భోజనము, ఇల్లు) ప్రతి పేదవారికి అందించిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందన్నారు. వ్యవసాయ భూములను పేదవారికి పంచిన ఘనత శ్రీమతి ఇందిరాగాంధీ గారికి దక్కిందన్నారు. బ్యాంకులను జాతీయం చేయడం వలన ప్రజలకు మరింత చేరువ చేశారన్నారు. నెహ్రూ గారి నుంచి అందిపుచ్చుకున్న నాయకత్వ పటిమతో ఉక్కు మహిళగా ఇందిరా గాంధీ గారు దేశ ప్రజలకు మేలు చేసిన ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు %ఎ% శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు,మొజామిల్, మహేష్, సోషల్ మీడియా మోహన్ నాయక్ కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్, పిసెర్మన్ సోమ వెంకటేష్, జిల్లా నాయకురాలు కురుమ లక్ష్మి, మాజీ దుబ్బాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అంకన్నగారి సాయి కుమార్ గౌడ్, యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,మహుమద్ నదీమ్ అలీ, మహేష్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# కార్తీక వనభోజనాలకు హాజరైన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి....

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి**

సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ %ూదీజ% లాఫింగ్ క్లబ్ సభ్యులకు, క్లబ్ సభ్యురాలు సరిత శీలం, సరిత డెంటల్ డైరెక్టర్, రాంపల్లి లోని తమ ఫాంహౌస్ లో కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసిన మంగళవారం వినాయక నగర్ కార్పోరేటర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.. క్లబ్ ప్రెసిడెంట్ వెంకటాచారి, సెక్రటరీ నాగేశ్వరరావు, సుధాకర్ , దుర్గ ఈసందర్భంగా సరిత కి ధన్యవాదాలు తెలిపారు.. ఈ లాఫింగ్ క్లబ్ గత 20 సంవత్సరాలుగా ఉదయం 6.30 గంటలనుండి 200 మంది సబ్యులు మినీ ట్యాంక్ బండ్ మీద వ్యాయామము చేయడం కనిపిస్తారు. వీరందరూ ఎంతో ఉల్లాసముగా, ఉత్సాహముగా, ఉత్తేజముగా ఉంటునం అని అన్నారు.



## సమగ్ర సర్వేతో అందరికీ సమన్యాయం

# కుల గణనతోనే సాధికారత సాధ్యం

**చేగుంట తెలంగాణ వీణ నవంబర్ 19**

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వేతో అందరికీ సమన్యాయం జరుగుతుందని చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దంపతుల తో పంచాయతీ సెక్రెటరీ రాధిక వివరాలు అడగగా సమగ్ర సర్వేలో పాల్గొని వివరాలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు మాట్లాడుతూ మంగళవారం ఉదయం చంధాయిపేట గ్రామంలో ఇంటింటి సమగ్ర సర్వే లో బాగంగా చేపట్టిన సర్వే ద్వార బీసీ కుల గణనతోనే సాధికారత సాధ్యం అయ్యి బీసీలకు రిజర్వేషన్లు అమలు, చట్ట సభల్లో సముచిత స్థానం కల్పించేందుకు సరళీకృతం అవుతుందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా బీసీ లు న్యాయం చేయాలని పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయింది అని అన్నారు. నేడు సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మంచి జరగబోతుంది. అన్నారు,



# ఘనంగా ఇందిరగాంధీ జయంతి వేడుకలు

**తెలంగాణవీణ, కాప్రా :**

స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరగాంధీ జయంతి వేడుకలు మీర్పేట్ హెచ్ బి కాలనీ ఘనంగా జరిగాయి. డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిర నగర్ చౌరస్తా ఇందిర గాంధీ విగ్రహనికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీత రామ్ రెడ్డి ,రాఘవ రెడ్డి , మేడ్చెల్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ విట్టల్ నాయక్ ,డైరెక్టర్ నాగిళ్ల బల్ రెడ్డి ,మీర్పేట్ కాలనీ ,కాప్రా ,మల్లాపూర్ ,ఏ ఎస్ రావు నగర్ డివిజన్ ,చెర్లపల్లి ,డివిజన్ అధ్యక్షులు అంజయ్య గారు,కాశెట్టి ప్రసాద్ ,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి ,నాగ శేషు ,కాప్రా సాయి గౌడ్ , యాదగిరి ,కిట్టు ,నెమలి అనిల్ ,బెల్లం శ్రీనివాస్ ,తోటకూర శ్రీకాంత్ ,జమీల్ బేగం ,బాలరాజ్ ,మల్ల రెడ్డి ,బాబు రావు ,సత్యనారాయణ ,భూపాల్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి ,లింగం ,దంతూరి రాజు ,నర్సింహా ,ప్రవీణ్ కుమార్ ,అనిల్ కుమార్ ,బోడిగా ప్రభు గౌడ్ ,శ్రీకాంత్ యాదవ్ ,ఆనంద్ ,సుజీత్ రెడ్డి ,ముస్తాక్ ,సురేష్ గౌడ్ ,శ్రవణ్ గౌడ్ ,మల్లికార్జున్ ,యక్కుబ్ ,పర్వతాలు పాల్గొని నివాళ్లర్పించారు .



# స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నివాళు లర్పించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

యాదగిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యాదగిరిగుట్ట మండల,పట్టణ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మహిళలను వ్యాపారులగా తీర్చిదిద్దుతాం

## వరంగల్ సభలో మంత్రి సీతక్క హామీ

**వరంగల్,నవంబర్19( తెలంగాణ వీణ):**

రాష్ట్రంలో 60 లక్షల మంది మహిళలను వ్యాపారులుగా మార్చాలనేదే తమ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం-ప్రజా పాలన -ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ తొలి సభ నిర్వహించారు. ఈ సభకు హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మహిళలపై భారం పడకూదని తమ ప్రభుత్వం భావిస్తోందని.. ఇందులో భాగంగానే గ్యాస్ సిలిండర్‌పై రాయితీ ఇచ్చి భారం తగ్గించామని పేర్కొన్నారు. దీంతో పాటుగా నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చి ఆర్థిక భారం తగ్గించామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళలకు ఎంతోగానో ఉపయోగపడుతోందని తెలిపారు. ఆర్టీసీ అ÷-దదె బస్సుల్లోనూ మహిళలకు ఫ్రీ బస్సు జర్నీ స్కీమ్ కొనసాగిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణంపైన విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు.






# ప్రజల సమస్యలు పట్టించు కోని జలమండలి అధికారులు

**తెలంగాణ వీణ/హైదరాబాద్**

హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై సీవరెజ్ బోర్డు డివిజన్ 8 లో బండ్లగూడ సెక్షన్ సివెరెజ్ కు సంబంధించిన ఎ ఎం ఎస్ కాంట్రాక్టు ఐపోయి 30 రోజులు గడుస్తున్న గత 30 రోజులనుంచి మురుగు నీరు సమస్యలు పట్టించు కో కుండా ప్రజలు ఇచ్చిన కంప్లెయింట్ లు పట్టించుకోకుండా అలాగే వదిలేస్తున్నారు అనడానికి నిదర్శనం సీవరేజ్ కాంట్రాక్టు ఐపోయినా ఈ రోజు వరకు ఎ ఎం ఎస్ కాంట్రాక్టు పద్ధతిని ఎక్సటెన్సన్ చేయలేదు,అలాగే టెండర్ పెట్టకుండా మురుగు నీరు సమస్యలను పట్టించు కోకుండా వదిలేశారు,కొన్ని సర్కిల్స్ లో ఎ ఎం ఎస్ కాంట్రాక్టు ముగిసిన డివిజన్ లలో 2నెలలు ఎక్సటెన్షన్ చేశారని కాంట్రాక్టరు లు చెపుతున్నారు కొన్ని సర్కిల్ లో ఎక్సటెన్సన్ చేసినప్పుడు సౌత్ జోన్ లో ఎందుకు చేయలేదు అని కాంట్రాక్టర్ లు అడుగుతున్నారు ఇలా చేయడం వలన ప్రజా సమస్యలు పేరుకుపోతున్నాయి కావున జలమండలి ఉన్నత అధికారులు ప్రజా సమస్యలు దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



# జర్నలిస్టులకు అండగా మైనంపల్లి

## ప్రమాదవశాత్తు కాలు విరిగిన జర్నలిస్టుకు 50 వేల ఆర్థిక సహాయం....





**తెలంగాణవీణ, కాప్రా :**

జర్నలిస్టులకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ ,మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు . గత కొద్ది రోజుల క్రితం మార్నింగ్ వాకింగ్ కు వెళ్లిన మల్కాజ్గిరి గౌతమ్ నగర్ డివిజన్ రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న, లక్ష్మారెడ్డి ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరిగి గాయాల పాలై ఈసీఐఎల్ లోని సూర్య ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆపరేషన్ చేయించుకున్నాడు.మీడియా జర్నలిస్టుల ద్వారా విషయం తెలుసుకున్న మైనంపల్లి హనుమంతరావు మంగళవారం ఈసీఐఎల్ లోని సూర్య హాస్పిటల్ లో లక్ష్మారెడ్డి నీ పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వెంటనే స్పందించినా మైనంపల్లి తక్షణ సహాయం 50 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ సందర్భంగా మల్కాజ్గిరి బి బ్లాక్ అద్యక్షుడు టీ వెంకటేష్ యాదవ్ 10 వేలరూపాయలను ఆర్థిక సహాయంగా లక్ష్మారెడ్డికి అందజేశారు ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి వారి అభివృద్ధికి తాను అండగా ఉంటానని ఆపత్కాల సమయంలో జర్నలిస్టుల తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారి కుటుంబానికి భరోసాగా ఉంటానని మైనంపల్లి పేర్కొన్నారు. గాయాల పాలైన జర్నలిస్టు లక్ష్మారెడ్డికి సహాయం చేసిన మైనం పల్లి కి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ %ఖఔజీ% బి143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్,రాందాస్ సంతోష్ ముదిరాజ్,వెంకటేశ్వర్ రావు,చంకు శ్రీనివాస్,వినోద్ యాదవ్,లక్ష్మి కాంత్ రెడ్డి, షకీల్,ఇస్టారి,కన్నా,%ఖఔజీ% మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ సీనియర్ జర్నలిస్టులు సంగమేష్ , వెంకటేశ్వరరావు రవి యాదవ్ మనోహర్ , రెహమాన్, దొమ్మటి కిరణ్ , జి కృష్ణ,నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 21న నగరంలో లోక్ మంథన్ భాగ్యనగర్ 2024

## హాజరుకానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు





**తెలంగాణ వీణ/తార్నాక:**


ప్రాచీన కళలు, సంస్కృతి యొక్క గొప్ప అంశాలను ప్రపంచానికి తెలియజేయడం లోక్ మంథన్ యొక్క ప్రధాన లక్ష్యం అని మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం రాత్రి తార్నాక లోని తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో లోక్ మంథన్ భాగ్యనగర్ 2024.... కు సంబంధించిన వాల్ పోస్టర్ ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 21 నుండి 24 వరకు లోక్ మంథన్ కార్యక్రమము ఉంటుందన్నారు. శిల్పారామం లో జరిగే ఈ కార్యక్రమాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభిస్తారని, 22న భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము లోకమంథన్ లో పాల్గొంటారని తెలిపారు. ఇప్పటివరకు, భోపాల్, రాంచీ, గౌహతిలో దీని కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ ఏడాది హైదరాబాద్లో నాల్గవ లోక్ మంథన్ జరుగుతోందన్నారు.

అంతరించిపోతున్న ట్రైబల్స్ తమ జానపద సంస్కృతిని ప్రదర్శిస్తారని తెలిపారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఫుడ్ స్టాల్స్ కూడా ఉంటాయన్నారు. అనంతరం తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ అంతరించిపోతున్న భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పునరుద్ధరణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయన్నారు. గిరిజన సంస్కృతిని తెలియజేయడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకం అన్నారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు రామకృష్ణ, వీరబాబు తో పాటు తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, ఈసీ మెంబర్ నిరంజన్ బాబు, కోశాధికారి హరి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్ లో జోనల్ కమిషనర్ పర్యటన

**తెలంగాణవీణ, కాప్రా:**

కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ లో జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్ పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రధాన సమస్యలైనా చర్లపల్లి గ్రేవీ యార్డ్, కుషాయిగూడ, వి ఎన్ రెడ్డి నగర్,శివ సాయి నగర్, సాయి నగర్, కృష్ణారెడ్డి నగర్ ముంపుకు గురవుతున్న కాలనీలా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కొరారు.కార్పొరేటర్ మాట్లాడుతూ చర్లపల్లి గ్రేవ్ యార్డ్ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్దాలని ముంపుకు గురవుతున్న కాలనీలకు శాశ్వత పరిష్కారం తక్షణమే చూపాలని హేమంత్ కుమార్ ను కోరారు జెడ్ సి గారు స్పందిస్తూ చర్లపల్లి ప్రజలకు ఈ రెండు ప్రధాన సమస్యలను అతి త్వరలో పరిష్కారం చూపుతానన్నారు కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్ , డిసి జగన్ , ఈ ఈ నాగేందర్ , డి ఈ బాలకృష్ణ , ఏఈ స్వరూప , ఏ ఎం సి డైరెక్టర్ నాగ్గిళ్ళ బాల్ రెడ్డి,డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రభు గౌడ్,రాజు గౌడ్,పాండు ముదిరాజ్ ,విజయ్ ముదిరాజ్,అశోక్ ముదిరాజ్,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు



# విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో అర్థం కావటం లేదు

## ఎన్నికల హామీలు అమలు చేయాలి

## పేదల ఇళ్లు కూల్చినందుకా విజయోత్సవాలు?

## ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్

**కరీంనగర్, నవంబర్ 19 ( తెలంగాణ వీణ):**

విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో కాంగ్రెస్ నేతలు చెప్పాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చారని విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. రైతు భరోసా ఎగ్గొట్టినందుకు విజయోత్సవామా అని నిలదీశారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని మండిపడ్డారు. లగచర్లలో రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టినందుకు విజయోత్సవ సభలా అని విమర్శించారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని మండిపడ్డారు. విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. దళితులు, గిరిజనులపై దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తుస్సుమన్నదని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల అరెస్టులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాపాలన కాదని, ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని దుయ్యబట్టారు. ఉద్యమాల గడ్డ వరంగల్ నుంచి ముఖ్యమంత్రి పతనం




ప్రారంభమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చకుండా విజయోత్సవ సభలు నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. రైతులను మోసం చేసినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఉన్న ఇండ్లు కూలగొట్టినందుకు సంబురాలా అని నిలదీశారు. హామీలు అమలు చేస్తామని మాట తప్పిన సీఎం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ వీణ

# జనరల్

20 బుధవారం నవంబర్ 2024

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

## రెగ్యులరైజ్ జివో 16 కొట్టివేత- క్రమబద్దీకరణ రాజ్యాంగ విరుద్దమని వెల్లడి

## రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు ఎక్కిన నిరుద్యుగులు

హైదరాబాద్,నవంబర్19( తెలంగాణ వీణ):

కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాకిచ్చింది. వారి రెగ్యులరైజేషన్ చెల్లదని తీర్పునిచ్చింది. రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు షాకిస్తూ...సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవో 16 ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్యం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు తెలిపారు. అయితే దీనిపై హైకోర్టు నుంచి తమకు ఆర్డర్ కాపీ వస్తే స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16ను కెసిఆర్ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సగం జీతానికే సేవలు అందిస్తున్నట్లుగుర్తించిన గత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జివో 16 ద్వారా రెగ్యులరైజ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16 తీసుకొచ్చింది. దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యూలరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం అంటూ దాఖలైన పిటిషన్లను ధర్మాసనం మంగళవారం విచారించింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. దాంతో రెగ్యూలరైజ్ అయిన ఉద్యోగులు మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారనున్నారు. ఏళ్ల తరబడి పడుతున్న వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయని చెబుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ ద్వారా నిరుద్యోగులుగా ఉన్న తమకు ఉద్యోగాలు దక్కకుండా పోయాయని నిరుద్యోగులు ఆరోపిస్తూ పిటిషన్ వేశారు. దీంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో అని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు.

# ఇంటిలిజెన్స్ చీఫ్‌గా తులసీ గబ్బార్డ్

## పాక్ ఉగ్రవాదంపై గట్టి చర్యలకు ఛాన్స్

న్యూఢిల్లీ,నవంబర్19( తెలంగాణ వీణ):

త్వరలో అమెరికాలో ఏర్పాటు కాబోయే ట్రంప్ ప్రభుత్వంలో ఓ మహిళ నియామకం పాకిస్థాన్‌ను భయపెడుతుంటే.. భారత్‌ను సంతోషపెడుతోంది. ఆమే తులసీ గబ్బార్డ్. నూతన కార్యవర్గంలో అగ్రరాజ్య నేషనల్ ఇంటెలిజెన్స్ అధిపతి. ఆమె ఉగ్రవాద చర్యలకు పూర్తిగా వ్యతిరేకం. పాక్ అనుసరిస్తున్న ఉగ్రవాద చర్యలను ఎప్పుడూ ఖండిస్తూ వచ్చారు. ఒక హిందువు ఈ పదవిని అధిష్ఠించడం ఇదే తొలిసారి. ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించరని ఆమె గత ప్రకటనలు చూస్తే ఇట్టే అర్థమవుతుంది. తులసి భారత మూలాలున్న మహిళనాకాదు..! పూర్తిగా అమెరికా జాతీయురాలు..! అమెరికాలోని మొత్తం 18 నిఘా సంస్థలు డీఎన్ఐ హోదాలో తులసి పర్యవేక్షణలో పనిచేస్తాయి. ప్రపంచంలో ఏ మారుమూల ఏం జరిగినా.. ఇవి సమాచారాన్ని క్షణంలో సేకరిస్తాయి. చివరికి సీఐఏ అధిపతి కూడా ఆమెకు రిపోర్టు చేస్తారు. నిఘా సమాచారాన్ని క్రోడీకరించి రోజువారీ కీలక సమాచారాన్ని అధ్యక్షుడికి ఆమె వెల్లడిస్తారు. 9/11 దాడుల తర్వాత ఏర్పడిన కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన అత్యంత కీలక పదవి ఇది. అమెరికా కాంగ్రెస్‌లో రిపబ్లికన్లకు మెజార్టీ ఉండటంతో తులసి నియామకానికి తేలిగ్గా ఆమోదముద్ర పడుతుంది. తులసి భారత్‌ను అమితంగా ఇష్టపడతారు. ఆమె మూలాలు ఇక్కడ ఉన్నాయని చాలా మంది భావించేంతగా అభిమానిస్తారు. అయితే.. 2012లో తాను భారతీయురాలిని కాదని ఆమె స్వయంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. జమ్మూకశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదాన్ని తులసి పలు సందర్భాల్లో బహిరంగంగానే తప్పుపట్టారు. పుల్వామా దాడి వేళ సంతాపం తెలిపారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టెర్రరిస్టులకు ఆశ్రయం ఇవ్వడం పాక్ మానుకోవాలని హెచ్చరించారు.

# ఆర్బీఐ గవర్నర్ పేరుతో ఫేక్ వీడియోలు

## ఇలాంటి వాటిని నమ్మొద్దని హెచ్చరించిన ఆర్బిఐ

న్యూఢిల్లీ,నవంబర్19( తెలంగాణ వీణ):

ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ డీప్ ఫేక్ వీడియోస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో ఆర్బీఐ అప్రమత్తమయింది. ఇలాంటి వాటిని నమ్మొద్దని హెచ్చరించింది. కొన్నాళ్ల క్రితం వరకూ సెలబ్రిటీలను సైతం హడాలెత్తించిన డీప్ ఫేక్ వ్యవహారం మరొకసారి చర్చనీయాంశంగా మారింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తి కాంత్ దాస్ పేరిట కొన్ని డీప్ ఫేక్ వీడియోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. పెట్టుబడికి సంబంధించి కొన్ని సలహాలు ఇస్తున్నట్టు వీడియోలు వైరల్ కావడంపై ఆర్బీఐ అప్రమత్తమైంది. ఇలాంటి వీడియోల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఓ ప్రకటన విడుదల చేసింది. ఆర్బీఐకి సంబంధించిన కొన్ని పెట్టుబడి పథకాలు త్వరలోనే తీసుకొస్తున్నామని.. ఈ పథకాల్లో మదుపు చేయాలని శక్తి కాంతదాస్ చెప్తున్నట్లు కొన్ని వీడియోలు సర్క్యూలేట్ అవుతున్నాయి. ఈ విషయం ప్రజలను కచ్చితంగా పక్కదోవ పట్టించే విధంగా ఉండటంతో.. ఆర్బీఐ వెంటనే అప్రమత్తమయ్యింది. సదరు వీడియోలతో ఆర్బీఐకి ఎలాంటి సంబంధం లేదని.. శక్తికాంత్ దాస్ ఆ వీడియోలో లేరని.. ఇవి డీప్ ఫేక్ వీడియోలని అంటూ స్పష్టం చేసింది. ఆర్బీఐ ఎప్పుడూ పెట్టుబడులకు సంబంధించిన ఎలాంటి సలహాలు ఇవ్వదని.. ఇలాంటి తప్పుడు వార్తలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించింది. ఇక గతంలో సైతం ఇలాంటి డీప్ ఫేక్ వీడియోలు హల్చల్ చేశాయి. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఇదే తరహా క్లారిటీని ఇచ్చింది. ఎన్ఎస్ఈ ఎండీ, సీఈవో ఆశిష్ కుమార్ కొన్ని స్టాక్స్‌కు సంబంధించిన సలహాలు ఇస్తున్నట్టు వీడియోలు హల్చల్ చేశాయి. ఇలాంటి ఫేక్ వీడియోలను నమ్మొద్దని అప్పట్లో ఎన్ఎస్ఈ స్పష్టం చేసింది. గతంలో ఇలాంటి డీప్ ఫేక్ వీడియోలు సెలబ్రిటీలకు ముచ్చెమటలు పట్టించాయి. కొందరు సరదాగా చేశారు. మరి కొందరు ఎదుటి వారిని మోసం చేయాలనే ఉద్దేశంతో చేయటంతో ఇవి చాలావరకు తప్పుదోవ పట్టించేవిగానే ఉన్నాయి. బాలీవుడ్ తారలతో పాటు రాజకీయ నాయకులు, క్రీడాకారులును సైతం ఈ డీప్ ఫేక్ వదలలేదు. అప్పట్లో టాలీవుడ్ హీరోయిన్ రష్మికా మందన డీప్ ఫేక్ వీడియో హల్చల్ చేసింది. ఇక ఆ తర్వాత సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ డిఫ్ ఫేక్ వీడియోలు సైతం హల్చల్ చేశాయి. వీటిపై అప్పట్లో వారందరూ క్లారిటీ ఇచ్చినప్పటికీ ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. ఇక ఏ ఉద్దేశంతో చేసినప్పటికీ డీప్ ఫేక్ అనేది పెద్ద నేరమని.. అప్పట్లోనే న్యాయస్థానం తీర్మానించింది. ఇందుకు కఠిన చర్యలు సైతం ఉంటాయని తెలిపింది. మూడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రెండు లక్షల జరిమానా సైతం విధిస్తామని.. ఇక పసిపిల్లల శరీరాలపై ఎవరైనా అసభ్యంగా చూపించి అనవసరమైన వీడియోలు చేస్తే 5 ఏళ్ల వరకు జైలు శిక్ష సైతం విధిస్తామని హెచ్చరించింది. వ్యక్తుల ఏకాంతానికి భంగం కలిగించే విధంగా ఉన్నా కఠిన చర్యలు తప్పవని తెలిపింది. ఇక సెలబ్రిటీల జీవితాల్లో చొరబడి సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ఎవరైనా ప్రయత్నాలు చేస్తే వారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించింది.

# ఏ ఒక్క ఇంటిని వదలకుండా సర్వే చేయాలి : శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్,నవంబర్ 19 ( తెలంగాణ వీణ):

గ్రామంలో ఉన్న ఏ ఒక్క ఇంటిని వదలకుండా కుటుంబ సభ్యుల వివరాలు, కులం, ఉప కులం తప్పకుండా నమోదు చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా రాంచద్రాపురం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లతో కలసి సర్వే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నంబర్ లేని ఇండ్లకు, బై నంబర్ వేసి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమగ్ర కుల గణన, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఖరారు చేసి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.



# రాష్ట్రపతి దృష్టికి లగచర్ల ఘటన

## అపాయింట్‌మెంట్ కోసం బీఆర్ఎస్ నాయకుల ప్రయత్నాలు

కొడంగల్, నవంబర్ 19 ( తెలంగాణ వీణ):

లగచర్ల ఘటనను రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. లగచర్ల ఫార్మా బాధితులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దగ్గరికి తీసుకెళ్లాలని యోచిస్తోంది. ఈ మేరకు ఢిల్లీలోని ఆ పార్టీ నేతలు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరారు. ఇప్పటికే లగచర్లలో గిరిజన కుటుంబాలపై జరిగిన దాడులు, అక్రమ అరెస్టులపై ఎస్సీ, ఎస్టీ, మహిళ, మానవహక్కుల కమిషన్‌లను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో లగచర్లలో గిరిజనులపై జరిగిన అణిచివేత తాలూకు సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయ అధికారులు కోరారు. దాంతో బలవంతపు భూ సేకరణ, పోలీసులు చేసిన దుర్మార్గపు దాడులు, లైంగిక దాడి వంటి అంశాలతో కూడిన పత్రాలను బీఆర్ఎస్ నేతలు రాష్ట్రపతి కార్యాలయానికి అందజేసినట్లు సమాచారం. రాష్ట్రపతిని స్వయంగా కలసి తమ గోడు వినిపించాలని, అప్పటిదాకా హస్తినలోనే ఉండాలని గిరిజన మహిళలు నిర్ణయించుకున్న నేపథ్యంలో బాధితులను రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళ్లాలని బీఆర్ఎస్ భావిస్తోంది.



# 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

## 24న అఖిలపక్ష పార్టీల భేటీ: కిరన్ రిజిజు

న్యూఢిల్లీ,నవంబర్19( తెలంగాణ వీణ):

పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు సమావేశాలు కొనసాగనున్నాయి. డిసెంబరు 20 వరకు సమావేశాలు జరపాలని నిర్ణయించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సమావేశాల్లో భాగంగా 24న అఖిలపక్ష భేటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పార్లమెంట్‌అనెక్స్‌లో ఈ భేటీ ఉంటుంది. పార్లమెంట్ సమావేశాలకు ముందు అఖిలపక్ష భేటీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సమావేశాల్లో నిర్మాణాత్మక చర్చ ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులు, అంశాలపై చర్చిస్తామన్నారు. నిర్మాణాత్మక చర్చ కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. నవంబర్ 24న కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు మంగళవారం ప్రకటించారు. పార్లమెంట్ ఉభయసభల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లను సభా వ్యవహారాలపై చర్చించేందుకు కేంద్రం సమావేశానికి ఆహ్వానించింది. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు కేంద్రం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఈ నెల 26న ప్రత్యేక వేడుకలు జరగనున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించిన న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులు సమావేశం కానున్నారు. కాగా ఇదివరకూ నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 2015 నుంచి నవంబర్ 26ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ శీతాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు మొదలైనవి సభ ముందుకు రాబోతున్నట్టు తెలిసింది. ఈ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదింపజేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. గురుగావ్ ఎన్నికల ప్రచారంలోనూ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. మరోవైపు విపక్షాలు జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దీంతో విపక్షాలు, అధికార ఎన్డీయే కూటమి సభ్యుల మధ్య



పార్లమెంట్‌లో వాడి వేడి చర్చ సాగే అవకాశం ఉంది.

# ఎస్‌బీఐలో భారీ చోరీ

వరంగల్, నవంబర్ 19 ( తెలంగాణ వీణ):


వరంగల్ జిల్లా ఎస్‌బీఐ బ్యాంకులో సుమారు రూ.10 కోట్ల విలువ చేసే బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సోమవారం రాత్రి భారీ చోరీ జరిగినట్లు తెలిసింది. లాకర్‌లో భద్రపరిచిన బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. గ్యాస్ కట్టర్‌తో కిటికీని కట్ చేసి బ్యాంక్ లోపలికి ప్రవేశించిన దొంగలు దాదాపు రూ.10 కోట్ల విలువచేసే బంగారాన్ని అపహరించినట్లు తెలిసింది. అధికారుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ రంగంలోకి దింపి విచారణలో వేగం పెంచారు.

# ఇందిరకు ఘనంగా నివాళి

## నివాళి అర్పించిన రాహుల్, ఖర్గే

న్యూఢిల్లీ,నవంబర్19( తెలంగాణ వీణ):

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నివాళులర్పించారు. ఢిల్లీలోని శక్తి స్థల్‌లో ఉన్న ఇందిరా గాంధీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. సందర్భంగా రాహుల్ తన నానమ్మతో ఉన్న అపురూప ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. తన గ్రాండ్‌మా ధైర్యం, ప్రేమ రెండింటికీ ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. ఆమె నుంచి ఎన్నో నేర్చుకున్నట్లు తెలిపారు. ఆమెతో ఉన్న జ్ఞాపకాలే తన బలం అని.. ఎల్లప్పుడూ అవే తనకు మార్గం చూపుతాయంటూ రాహుల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కాంగ్రెస్



నేత, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ.. నివాళులర్పించారు. దేశ్యాప్తంగా దివంగత ప్రధాని ఇందిరకునివాళి అర్పించారు. భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు, కమలా నెహ్రూ దంపతులకు 1917, నవంబర్ 19న ఇందిరాగాంధీ జన్మించారు. 1960లో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా ఎంపికయ్యారు. 1964 నుంచి 1966 వరకు సమాచార, ప్రసారశాఖ మంత్రిగా పని చేశారు. తండ్రి మరణం తర్వాత 1966 జనవరి నుంచి 1977 మార్చి వరకు భారత ప్రధానిగా కొనసాగారు. ఇందిరాగాంధీ దేశానికి మొదటి మహిళా ప్రధాని కావడం విశేషం. 1984 అక్టోబర్ 31న ఇందిరాగాంధీని ఆమె బాడీ గార్డులే కాల్చి చంపారు.

# ప్లీజ్ నా షాపును కూల్చేయకండి..!

## కంటతడిపెట్టించిన వీడియో

హైదరాబాద్,నవంబర్ 19 ( తెలంగాణ వీణ):

రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దీంతో సమాన్యులు భయాందోళనలకు గురవుతున్నారు. తాజాగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో హైడ్రా తరహా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, ఓ సెలూన్ షాప్‌ను కూల్చివేయడంతో బాధితుడి ఆవేదన పలువురిని కంటతడి పెట్టించింది. ప్లీజ్ నా మంగలి షాప్ కూల్చకండి సార్..బతుకు తెరువుపై కొట్టొద్దని వేడుకున్నారు. జేసీబీకి అడ్డంగా పడుకొని నిరసన తెలిపాడు. అయినా అధికారులు షాప్‌ను నేలమట్టం చేశారు. చేతి వృత్తిదారులపై అధికారులు ప్రతాపం చూపిస్తుండటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. మా పొట్ట కొట్టొద్దని వేడుకుంటున్నారు. మరోవైపు కూల్చి వేతలపై అన్ని వర్గాల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. పెద్దలను వదిలి రోడ్డు పక్కన పని చేసుకునే సామాన్యుల మీదేనా మీ ప్రతాపం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




లేడీ సూపర్ స్టార్ నయనతార ప్రొఫెషనల్‌గా ఎంత పాపులారిటీ సంపాదించుకుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. గతంలో పర్సనల్ లైఫ్‌కు సంబంధించి రిలేషన్ షిప్స్‌తో తరచూ వార్తల్లో ఉంటూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచేది. ప్రస్తుతం సక్సెస్‌ఫుల్‌గా విఘ్నేశ్ శివన్‌తో వైవాహిక జీవితాన్నిఎంజాయ్ చేస్తోంది నయనతార. అయితే నటుడు, కొరియోగ్రఫర్ ప్రభుదేవాతో చాలా ఏండ్ల క్రితం రిలేషన్ షిప్‌లో ఉన్న ఈ భామ 2011లో పెండ్లికి కూడా రెడీ అయిందని.. వెడ్డింగ్‌కు కొన్ని రోజుల ముందే ప్రభుదేవా–నయనతార విడిపోయారని వార్తలు వచ్చాయని తెలిసిందే. నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీలో రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పటి ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకుంది. తెలుగులో వచ్చిన శ్రీరామరాజ్యం తన చివరి సినిమా అనుకున్నానంది నయనతార . తాను సినిమాలను విడిచిపెట్టాలని ఎప్పుడూ కోరుకోలేదని.. అయితే తన మాజీ బాయ్‌ఫ్రెండ్ తనను పెళ్లి చేసుకోవాలంటే యాక్టింగ్ వదిలేయాలని షరతు పెట్టినట్లు చెప్పింది. పెళ్లికి ముందు నటించడం మానేయమని అప్పటి తన ప్రియుడు కండిషన్ పెట్టాడని స్పష్టం చేసింది. దివంగత లెజెండరీ దర్శకుడు బాపు డైరెక్ట్ చేసిన శ్రీరామరాజ్యంలో నయనతార సీతగా నటించిన విషయం తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ చివరి రోజున ఇదే తన చివరి సినిమా అని భావోద్వేగానికి కూడా లోనైంది. అయితే ఆ తర్వాత మాత్రం అలాంటి షరతులేమి లేకుండా సినిమాల్లో సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని కొనసాగిస్తోంది నయనతార. మొత్తానికి సినిమాలు వద్దని చెప్పింది ప్రభుదేవానే అంటూ పరోక్షంగా హింట్ ఇచ్చేసిందని ఇండస్ట్రీ అంతా తెగ చర్చ నడుస్తోంది.



## నయనను మాజీ ప్రియుడు యాక్టింగ్ చేయ వద్దన్నాడట..!

# మినాక్షి చౌదరికి మరో ఛాన్స్

‘తండేల్’ సినిమాతో ఫుల్ బిజీగా ఉన్నారు నాగచైతన్య. ఆ తరవాత ‘విరూపాక్ష’ ఫేమ్ కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాడు. స్క్రిప్ట్ పనులు దాదాపు పూర్తయ్యాయి. ఇప్పుడు నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల కోసం ఎంపిక జరుగుతోంది. ఈ చిత్రంలో కథానాయికగా మీనాక్షి చౌదరిని ఎంచుకొన్నట్టు చిత్ర వర్గాల నుంచి సమాచారం. చైతూ పక్కన నటించడం మీనాక్షికి ఇదే మొదటిసారి.. ఈ కాంబో ఫ్రెష్ గా ఉంటుందని చిత్రబృందం అనుకుంటోందట. ఈ సినిమాలో పూజా హెగ్డే కథానాయికగా నటించబోతోందని కూడా వార్తలు వస్తున్నాయి. దాంతో ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండబోతున్నట్టు ఫిక్సయింది. మీనాక్షి చౌదరి ఈ ఏడాదంతా బిజీ బిజీగా గడుపుతోంది. సంక్రాంతికి ఆమె నటించిన ‘గుంటూరు కారం’ విడుదలైంది. మహేశ్‌కు మరదలుగా కనపించింది. ఇటీవల విడుదలైన ‘లక్కీ భాస్కర్’తో సూపర్‌హిట్ అందుకుంది. మొన్నే మట్కా విడుదలైంది. ఈ వారంవిడుదల కానున్న మెకానిక్ రాకీలో కూడా ఆమె కథానాయికగా నటించింది. 2025 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానున్న ‘సంక్రాంతికి వస్తున్నాం’లో కథానాయికగా నటిస్తోంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ బిజీయెస్ట్ కథానాయిక గా మారింది మీనాక్షి. ప్రస్తుతం తన చేతిలో నాలుగు సినిమాలున్నాయి. ఇప్పుడు చైతూ సినిమా కూడా యాడ్ అయింది.



## త్వరలోనే అసలు నిజం బయటపడుతుంది : జానిమాస్టర్

లైంగిక వేధింపుల కేసులో జైలుకి వెళ్లి బెయిల్ మీద బయటికి ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ తొలిసారి ఒక మూవీ ఈవెంట్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. జబర్తస్థ్ ఫేమ్, నటుడు రాకింగ్ రాకేశ్ కథానాయకుడిగా నటిస్తూ.. నిర్మిస్తున్న తాజా చిత్రం ‘కేసీఆర్’ (కేశవ చంద్ర రమావత్). ఈ సినిమాకు ‘గరుడ వేగ’ అంజి దర్శకత్వం వహిస్తుండగా.. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రానుంది. తనికెళ్ల భరణి, తాగుబోతు రమేష్, కృష్ణ బగవాన్, జబర్దస్త్ ఫేమ్ ధనరాజ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా నవంబర్ 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించగా.. ఈ వేడుకకు జానీ మాస్టర్ వచ్చి మాట్లాడుతూ.. ముందుగా నేను ఈ తప్పు చేయలేదని నమ్మిన ప్రజలందరికీ .. అలాగే నాకు తోడుగా ఉన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ఇలాంటి పరిస్థితి అనేది వచ్చిన తర్వాత ఎవరు అసలు కనపడరు. అలాంటిది నన్ను మీ ఇంటి పిల్లోడిలాగా.. నన్ను ఆదరించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. త్వరలోనే అసలు నిజం బయటపడుతుంది అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ జానీ మాస్టర్ చెప్పుకోచ్చాడు.




## ‘అన్‌స్టాపబుల్’ షో సీజన్ 4లో అల్లు అర్జున్ పిల్లల సందడి

అటజని కాంచె భూమిసురు డంబర చుంబి శిరస్సరజరీ పద్యం చదివిన బన్నీ కూతురు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గారాల పట్టి అల్లు అర్హ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. బన్నీ సోషల్ మీడియాలో ఎంత ఫేమస్సో .. ఆయన గారాల పట్టి అల్లు అర్హకూడా అంతే ఫేమస్. ఇక నెట్టింట తండ్రీ కూతురు చేసే అల్లరి అంతా ఇంతా కాదు. వీరిద్దరికి సంబంధించిన వీడియోలను బన్నీ భార్య అల్లు స్నేహ రెడ్డి తరచూ సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంటారు. అవి చూసిన బన్నీ ఫ్యాన్స్ తెగ ఖుషీ అవుతుంటారు. వీడియోల్లో అర్హ తన ముద్దు ముద్దు మాటలతో నెటిజన్లను ఆకట్టుకుంటుంటుంది. అయితే అర్హ తాజాగా బాలకృష్ణ హోస్ట్‌గా చేస్తున్న ‘అన్‌స్టాపబుల్’ షో సీజన్ 4 హాజరయ్యింది. తన తండ్రితో పాటు షోకి వచ్చిన అర్హ బాలయ్యతో సరదాగ ముచ్చటించింది. ఇక బాలయ్య కూడా అర్హతో సందడిగా గడపడమే కాకుండా.. దగ్గరికి తీసుకుని ముద్దాడాడు. అయితే ఈ షోలో బాలయ్య అర్హను అడుగుతూ.. తెలుగు వచ్చా అమ్మ అని అడుగుతాడు. దీనికి అల్లు అర్జున్ స్పందిస్తూ.. తెలుగు రావటమా.. అంటూ తన కూతురు చెవిలో పద్యం పాడు అంటాడు. దీంతో అర్హ అల్లసాని పెద్దన్న రచించిన మను చరిత్రలోని ”అటజని కాంచె భూమిసురు డంబర చుంబి శిరస్సరజరీ పటల ముహుర్ముహుర్ లుఠ దభంగ తరంగ మృదంగ నిస్వన. స్ఫుట నటనానుకూల పరిఫుల్ల కలాప కలాపి జాలమున్. గటక చరత్కరేణు కర కంపిత సాలము శీతశైలమున్.” అంటూ ఫుల్ పద్యం చదివేస్తుంది. దీంతో ఒక్కసారిగా షాక్ తింటాడు బాలయ్య. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.





## రిలీజ్‌కు ముందే పుష్ప-2 రికార్డు

పుష్పరాజ్ అంటే ఫైర్ అనుకుంటివా.. వైల్డ్‌ఫైర్ అనుకుంటూ అల్లు అర్జున్ ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ట్రైలర్ సెకండ్స్‌లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో కొనసాగుతుంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పటికే ఓవర్సీస్ బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా అరుదైన రికార్డును సాధించింది ఈ చిత్రం. అమెరికా అడ్వాన్స్ బుకింగ్స్‌లో తాజాగా 1 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ వసూలు చేసింది ఈ చిత్రం. సినిమా విడుదలకు ఇంకా 15 రోజులు ఉండగా.. ఇప్పుడే 1 మిలియన్ కలెక్ట్ చేయడంతో అమెరికాలో ఈ ఫీట్ సాధించిన ఫస్ట్ సినిమాగా నిలిచింది. అయితే విడుదలకు ముందే ఈ రేంజ్‌లో బుకింగ్స్ ఉంటే ఇంకా విడుదలయ్యాకా ఎలా ఉంటుందో అని ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written